

ప్రజలపై అదనపు విద్యుత్ చార్జీలు రద్దు చేయాలి


మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

దర్శి: జిల్లా ప్రజలకు సంక్రాంతి కానుకగా వచ్చిన విద్యుత్ బిల్లులు షాక్‌కు గురిచేస్తున్నాయని, అదనపు చార్జీలు రద్దు చేయాలని, భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు దహనం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కంకణాల ఆంజనేయులు పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవన్‌లో నియోజకవర్గ సీపీఎం సమావేశం ఈమని నాగేశ్వరరావు అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లా ప్రజలపై 78 కోట్ల రూపాయలు విద్యుత్ అదనపు చార్జీల భారం మోపి ప్రజలను సంక్రాంతి పండగకు బెంబేలెత్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కంటే 50 శాతం పైగా విద్యుత్ చార్జీలు పెరిగాయని మండిపడ్డారు. దర్శిలో జనవరి 5వ తేదీన గృహ వినియోగదారులకు వచ్చిన కరెంటు బిల్లులు పరిశీలించగా రూ.219లు వాడిన చార్జీలు అయితే ఫిక్సిడ్ చార్జీ, కష్టర్ చార్జీ, డ్యూటీ, సర్‌చార్జీ, ట్రూ అప్ చార్జీ, ఎఫ్‌పీసీసీ ఏ4/22,7/23,11/24 తదితర చార్జీలు రూ.296 వచ్చాయని, మొత్తం కలిసి రూ.515లు బిల్లు వచ్చిందన్నారు. ఇలాగే 80 శాతం మందికి బిల్లు రావడంతో ప్రజలు షాక్‌కు గురవుతున్నారని చెప్పారు. ఎన్నికల హామీల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచమని, స్మార్ట్ మీటర్లు బిగించమని హామీలు ఇచ్చి మాటతప్పారన్నారు. ఇప్పుడు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పెంచిందని చెప్పి వాటిని రద్దు చేయక పోవడం అన్యాయంగా ఉందన్నారు.అదనపు చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తిరుపతి తొక్కిసలాట ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మృతులకు, గాయపడిన వారికి నష్ట పరిహారం అందించాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యులు తాండవ రంగారావు మాట్లాడుతూ రైతుల వద్ద వరిధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయక పోవడంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సి వస్తోందన్నారు. వారు రూ.1400 మించి కొనుగోలు చేయక పోవడంతో రైతులు తీవ్ర నష్టాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో బస్తాకు రూ.400 వరకు రైతులు నష్టపోతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. ప్రభుత్వం రూ.1740 కొనుగోలు చేస్తామని చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయన్నారు. దర్శి ప్రాంత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శులు ఉప్పు నారాయణ, కేవీ పిచ్చయ్య, చిట్ట ఆదినారాయణ, పాట్లూరి పుల్లయ్య, అంజయ్య, రమాదేవి పాల్గొన్నారు.

వైకుంఠ దర్శనానికి వెళ్తే పైకి పంపారు

దర్శి: శ్రీ వారి వైకుంఠ దర్శనం టిక్కెట్ల కోసం వెళ్తే వారిని ఏకంగా పైకి పంపడం బాధాకరమని హైందవ శంఖారావం నియోజకవర్గ కన్వీనర్ యేరువ లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఆ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదు లక్షల మందితో విజయవాడలో సభ జరిపితే ఒక్క చిన్న ఘటన కూడా జరగలేదని చెప్పారు. అలాంటిది ఐదు వేల నుంచి 10వేల మంది వరకు ఉండే క్యూలైన్‌లో ఆరుగురు మరణించడం టీటీడీ వైఫల్యమే అని ఆరోపించారు. దీనికి టీటీడీ చైర్మన్, పాలక మండలి, అధికారులు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

తిరుపతి ఘటన బాధాకరం

తిరుపతి తోపులాట ఘటనలో ఆరుగురు మృతి చెందడం బాధాకరమని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర నాయకుడు జూపల్లి కోటేశ్వరరావు అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తిరుపతిలోని విష్ణు నివాసం వద్ద టోకెన్ల కోసం వచ్చిన వారిలో ఆరుగురు మృతి చెందగా 40 మందికి పైగా గాయపడ్డారన్నారు. ఈ ఘటనకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం స్థల సేకరణ


మార్కెట్ యార్డు స్థలాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

పెద్దదోర్నాల: మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబంధించి భవనాల నిర్మాణం కోసం అవసరమైన స్థలాన్ని మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ గురువారం పరిశీలించారు. కళాశాల నిర్మాణం కోసం సుమారు 5 ఎకరాల విస్తీర్ణం అవసరం ఉంది. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డుకు సంబంధించిన స్థలాలు డిగ్రీ కళాశాల నిర్మాణానికి అనుకూలమని అధికారులు సబ్ కలెక్టర్‌కు విన్నవించారు. సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ మార్కెట్ యార్డు స్థలాలను పరిశీలించారు. డిగ్రీ కళాశాల నిర్మాణానికి 5 ఎకరాలు భూమి అవసరం ఉండగా మార్కెట్ యార్డుకు సంబంధించిన అధికారులు మూడున్నర ఎకరాలు ఇచ్చేందుకు సుముఖత చూపినట్లు సమాచారం. సబ్ కలెక్టర్ వెంట జిల్లా మార్కెట్ యార్డు ఏడీ ఉపేంద్రకుమార్, తహసీల్దార్ కిన్నెర శాంతి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సావిత్రి, సర్వేయర్ సురేష్ పాల్గొన్నారు.

కోడిపందేలు వేస్తే కఠిన చర్యలు

పుల్లలచెరువు: సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామాల్లో కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సంపత్‌కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. సంక్రాంతి పండగ సంప్రదాయ బద్ధంగా ఉండాలిగానీ కోడిపందేలు వేయడం నేరమని, సరిహద్దు గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మండలంలో ఎక్కడైనా కోడిపందేలు వేస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని, ప్రజలు పండగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు.

ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి


మాట్లాడుతున్న సీడీపీఓ భారతి

తాళ్లూరు: అప్పుడే పుట్టిన వారి నుంచి ఆరేళ్ల పిల్లల వరకు స్పెషల్ ఆధార్ క్యాంపు నిర్వహిస్తున్నామని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ భారతి అన్నారు. మండలంలో వెలుగువారిపాలెం, తూర్పు గంగవరం, మన్నేపల్లి సచివాలయాల్లో నిర్వహిస్తున్న స్పెషల్ ఆధార్ కేంద్రాలను ఆమె గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధార్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునేందుకు పిల్లల బర్త్ సర్టిఫికెట్, తండ్రి ఆధార్ కార్డు జతపరిచి తీసుకురావాలని చెప్పారు. ఇప్పటి వరకు 86 మందికి ఆధార్ కార్డులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. సూపర్‌వైజర్ జ్యోతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీతో అంగవైకల్యం దూరం


ఫిజియోథెరపీని పరిశీలిస్తున్న ఎంఈఓ శ్రీనివాసులు

పెద్దారవీడు: ప్రత్యేక ప్రతిభావంతులకు ఫిజియోథెరపీతో అంగవైకల్యం దూరమవుతుందని ఎంఈఓ పి.శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రం పెద్దారవీడు ఎంపీపీ పాఠశాల భవిత కేంద్రంలో గురువారం ఫిజియోథెరపీ శిబిరం నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ చేయించుకుంటే వైకల్యం దూరమై సాధారణ స్థితికి చేరుకుంటారని చెప్పారు. ప్రతి గురువారం ఫిజియోథెరపీ శిబిరం నిర్వహిస్తారని, చిన్నారులను తప్పనిసరిగా తీసుకురావాలని, మిగిలిన రోజులు ఇంటి వద్దే డాక్టర్ సలహాలు, సూచనలు పాటిస్తూ వ్యాయామం చేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఫిజియోథెరపిస్టు డాక్టర్ ఈ.కోటేశ్వరరావు ఆరుగురు చిన్నారులకు ఫిజియోథెరపీ చేశారు. ఐఈఆర్టీఎస్‌లు డి.బీబీ, డి.బాలవర్ధిరాజు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్య, వైద్య, వ్యాపార రంగాల్లో

అభివృద్ధి చెందుతున్న మార్కాపురం

మార్కాపురం:

నాలుగు యుగాల చరిత్ర కలిగిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయంతోపాటు ఓనమాలకు ప్రతీకగా నిలిచిన పలకల పరిశ్రమకు నెలవైన మార్కాపురం పట్టణం విద్య, వైద్య రంగాల్లో దినదినాభివృద్ధి చెందుతోంది. ముఖ్యంగా గడిచిన 20 సంవత్సరాల్లో విద్య, వైద్య, వ్యాపార పరంగా పశ్చిమ ప్రకాశానికి ముఖ్య కేంద్రమైన మార్కాపురం పట్టణంలో అత్యాధునిక సౌకర్యాలు కలిగిన హాస్పిటల్స్, నాణ్యత, క్రమశిక్షణ, నైతిక విలువలు బోధించే హైస్కూల్స్, కాలేజీలతో విరాజిల్లుతోంది. 12 మండలాలతో పాటు తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి ప్రాంతాల ప్రజలకు కూడా మార్కాపురం పట్టణం వ్యాపార కూడలిగా ఉంది. మార్కాపురంలో జీజీహెచ్ వైద్యశాలతోపాటు పట్టణంలోని పలు ప్రాంతాల్లో అత్యాధునిక వైద్య పరికరాలతో, ఆక్సిజన్ బెడ్లు, ఐసీయూ సౌకర్యం కలిగిన హాస్పిటళ్ల ఏర్పాటుతో మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి.

శ్రావణి హాస్పిటల్

మహిళల ఆరోగ్యానికి చిరునామాగా నిలుస్తోంది మార్కాపురం పట్టణంలోని కళాశాల రోడ్డులో ఉన్న శ్రావణి హాస్పిటల్. అత్యాధునిక వైద్య సదుపాయాలతో మహిళలకు సేవలందిస్తోంది. ప్రముఖ స్త్రీల వైద్యనిపుణురాలు డాక్టర్ చప్పల్లి కనకదుర్గ మహిళలు, బాలింతలు, గర్భిణులకు ప్రత్యేక వైద్యసేవలు అందిస్తున్నారు. స్త్రీలకు సంబంధించిన అన్ని రకాల ఆపరేషన్లు చేయడంతోపాటు హై రిజల్యూషన్ డాప్లర్ స్కానింగ్, లాప్రోస్కోపీ, ఇంక్యుబేటర్, ఫొటోథెరపీ, క్లినికల్ లేబొరేటరీ తదితర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.

కేర్ దంత వైద్యశాల

చక్కని పలు వరసే ముఖానికి అందం. వివిధ రకాల దంత సమస్యలతో బాధపడే ప్రజల కోసం అత్యాధునిక దంత సేవలు అందిస్తున్న కేర్ దంత వైద్యశాల నెహ్రూ బజారులోని డాక్టర్ కె.రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. స్మైల్ డిజైనింగ్, ఇంప్లాంటేషన్, రూట్‌కెనాల్, అడ్వాన్స్ లేజర్ ట్రీట్‌మెంట్ తదితర సౌకర్యాలతో హాస్పిటల్ సిబ్బంది సేవలందిస్తున్నారు.

నవజ్యోతి ఎడ్యుకేషనల్ సొసైటీ

క్రమశిక్షణ, విలువలతో కూడిన నాణ్యమైన చదువుకు కేరాఫ్ మార్కాపురం పట్టణంలోని నవజ్యోతి ఎడ్యుకేషనల్ సొసైటీ. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నవీన్‌చంద్ నిర్వహిస్తున్న సాయి డిగ్రీ కళాశాల, ట్రినిటీ ఒకేషనల్ జూనియర్ కళాశాల, ట్రినిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌కేర్ సైన్సెస్ కళాశాల ఎంతో మంది విద్యార్థుల ఉన్నత చదువు లక్ష్యాన్ని నెరవేరుస్తోంది. ఈ కళాశాలలో చదువుకున్న పలువురు విద్యార్థులు వివిధ సంస్థల్లో ఉద్యోగులుగా రాణిస్తున్నారు.

సిద్ధార్థ జూనియర్ కళాశాల

ఇంటర్ విద్యకు చిరునామాగా మార్కాపురం పట్టణంలోని సిద్ధార్థ జూనియర్ కళాశాలను గొలమారి వెంకట నారాయణరెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహిస్తున్నారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులు 2024 ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో స్టేట్ 2వ ర్యాంకు, స్టేట్ 3వ ర్యాంకులు సాధించారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ కోర్సులను కళాశాలలో ఏర్పాటు చేశారు. దూర ప్రాంత విద్యార్థులకు హాస్టల్ వసతి, బస్సు సౌకర్యంతోపాటు అన్ని సదుపాయాలు కల్పించారు. ఐఐటీ, నీట్ ఎగ్జామ్స్‌లో ర్యాంకులు సాధించేందుకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.

లోచన్ నేత్ర, దంత వైద్యశాల

పట్టణంలోని ఎన్ఎస్ నగర్‌లో గత 12 ఏళ్లుగా అత్యాధునిక వైద్య సదుపాయాలతో లోచన్ కంటి, దంత వైద్యశాల ప్రజలకు సేవలందిస్తున్నట్లు డాక్టర్లు ఫణీంద్రారెడ్డి, ఐ.శ్వేత తెలిపారు. తక్కువ ఖర్చుతో పేద, మధ్య తరగతి వారికి వైద్యసేవలు అందిస్తున్నట్లు చెప్పారు. లేజర్ చికిత్స ద్వారా కంటి ఆపరేషన్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తమ వద్ద అత్యాధునిక పరికరాలతో దంతాలకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

రేస్ కోచింగ్ సెంటర్

గత ఆరేళ్లుగా పట్టణంలోని యూనియన్ బ్యాంకు (ఆంధ్రా బ్యాంకు పైన, ఎల్ఐసీ వెనుక) బిల్డింగ్‌లో రేస్ కోచింగ్ సెంటర్ నిర్వహిస్తున్నట్లు గౌరవ సలహాదారు సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలానీ, డైరెక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. అన్ని పోటీ పరీక్షలకు అత్యుత్తమ శిక్షణ ఇస్తున్నట్లు జిలానీ చెప్పారు. 2025లో 2 బ్యాంకు ఉద్యోగాలతో పాటు జీడీ కానిస్టేబుల్ ఫలితాల్లో ఆరుగురు ఉద్యోగాలు సాధించినట్లు వివరించారు. 2023 ఎస్సై ఫలితాల్లో పి.వెంకటేశ్వరరెడ్డి ఎస్సై పోస్టుకు ఎంపికయ్యారని, ఇంకా పలువురు ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు.

నాగార్జున ట్రేడర్స్

సొంత ఇంటి కలలను నిజం చేసుకునేందుకు నాణ్యమైన సిమెంట్, ఐరన్ తదితర సామగ్రికి మార్కాపురం పట్టణంలోని నాగార్జున ట్రేడర్స్ ద్వారా వినియోగదారులకు క్వాలిటీ సామగ్రి అందజేస్తున్నట్లు ప్రొప్రయిటర్ టి.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. జేఎస్‌డబ్ల్యు, శ్రీరామ, వైజాగ్, టీఎమ్‌టీ ఇనుప బార్‌లు, రేకులు, పైపులు లభించనున్నట్లు తెలిపారు. అల్ట్రాటెక్, చెట్టినాడ్, డెక్కన్, పరాశక్తి సిమెంట్లు అందుబాటు ధరల్లో ఉన్నాయని వివరించారు.

శాంతి స్వీట్స్

గత 35 ఏళ్లుగా నాణ్యతకు, రుచికి, శుచికి చిరునామాగా నిలుస్తోంది మార్కాపురం గడియార స్తంభం సెంటరులో ఏర్పాటు చేసిన శాంతి స్వీట్స్. శుభకార్యాలకు అన్ని రకాల స్వీట్లు, హాట్ ఐటమ్స్ ఆర్డర్లపై సప్లయ్ చేయనున్నామని తెలిపారు. ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నట్లు ప్రొప్రయిటర్ వడివేల్ రెడ్డి తెలిపారు.

అభి అసోసియేట్స్

మార్కాపురం పట్టణంలోని నాయుడు వీధిలో ఏర్పాటు చేసిన అభి అసోసియేట్స్ వినియోగదారులకు అవసరమైన పాన్ కార్డు సర్వీసులు, ఇన్‌కమ్ ట్యాక్స్, జీఎస్టీ సేవలను అందించడంలో అగ్రగామిగా నిలుస్తోంది. ఖాతాదారుల నమ్మకాన్ని నిలబెట్టుకున్నట్లు ప్రొప్రయిటర్ దుగ్గెంపూడి సుబ్బారెడ్డి తెలిపారు.

మయూరి లిక్విడ్ బ్లూ

స్వచ్ఛమైన తెలుపునకు చిరునామాగా మయూరి లిక్విడ్ బ్లూ నిలుస్తోందని ప్రొప్రయిటర్ ఊటుకూరి రాజేష్ తెలిపారు. గత 25 ఏళ్లుగా మార్కాపురం పట్టణంలోని నెహ్రూ బజారులో తమ సంస్థను స్థాపించి విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇంటిని శుభ్రం చేసుకునేందుకు అవసరమైన ఫినాయిల్, చీపుర్లు, అగరబత్తీలు, దూప్‌స్టిక్స్, పూజా సామాగ్రి తదితర సామగ్రి అందుబాటులో ఉన్నట్లు చెప్పారు.